క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో చేరిక

ఖమ్మంలీగల్: కాంగ్రెస్ నాయకుడు, సీనియర్ న్యాయవాది వెక్కిరాల రాంబాబు ఆధ్వర్యాన 20 మంది న్యాయవాదులు శుక్రవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సమక్షాన బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ చేరికతో బీఆర్‌ఎస్ లీగల్ సెల్ మరింత బలపడుతుందని దిరిశాల కృష్ణారావు, బిచ్చాల తిరుమలరావు పేర్కొన్నారు. వీరిని కొత్త వెంకటేశ్వరరావు, పోట్ల శ్రీకాంత్, మేకల సుగుణారావు, మామిడి హన్మంతరావు, పసుపులేటి శ్రీనివాస్, కర్లపూడి శ్రీనివాస్ అభినందించారు.

నేటి నుంచి సదరం స్లాట్ బుకింగ్

నేలకొండపల్లి: సదరం సర్టిఫికెట్ పొందేందుకు ముందుగా స్లాట్ బుకింగ్ చేసుకోవాలని ఎంపీడీఓ కె.జమలారెడ్డి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 6న ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో పాలేరు నియోజకవర్గానికి చెందిన అర్హులైన దివ్యాంగులు ఆధార్ కార్డు, పాస్ ఫొటో తీసుకుని మీసేవా కేంద్రాల వద్ద స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. తర్వాత మీ సేవా స్లిప్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ ఫొటోతో పాటు వైద్య పరీక్షలకు సంబంధించిన పత్రాలతో 6న జరిగే సదరం క్యాంపుకు హాజరు కావాలని సూచించారు.

నియామకం



నియామక పత్రం అందిస్తున్న దృశ్యం

ఖమ్మం మామిళ్లగూడెం: జమాతె ఇస్లామిహింద్ ఖమ్మం వన్‌టౌన్ అధ్యక్షుడిగా అబ్దుల్ మల్లిక్ టూటౌన్ అధ్యక్షుడిగా అబ్రార్‌అలీ, త్రీటౌన్ అధ్యక్షుడిగా షేక్.రఫీలు నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఖాలిద్ ముబస్సిర్ జాఫర్ శుక్రవారం అజీజ్‌గల్లీలోని సంఘ కార్యాలయంలో వారికి నియామక పత్రాలు అందజేశారు. మాజీలు ఖలీల్ అహ్మద్ ఖాన్, జమీల్ అహ్మద్ ఖాన్, అబ్దుల్ సుబూర్, జాఫర్‌మతిన్ యూసుఫ్‌షరీఫ్, నిహాల్ అహ్మద్, రఫీ, మునీర్, జైనుల్‌పాష పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ఖమ్మంగాంధీచౌక్: మండుటెండల దృష్ట్యా నగరంలోని గుట్టల బజార్‌లో శుక్రవారం కురువెళ్ల జనార్దన్‌రావు జ్ఞాపకార్థం భార్య సుజాత, కుమారుడు శ్రీనివాసరావు, కోడలు శ్రీదేవి, మనవళ్లు సాయిబాలాజీ, గీతమ్‌లు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని గుట్టలబజార్ జహీర్‌పుర వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కొలిశెట్టి ప్రభాకర్, పీ.నర్సింహారావు, కృష్ణప్రసాద్, ఎస్.రవికుమార్, వీ.లక్ష్మయ్య, వీ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టీవీ.చౌదరి ధన్యజీవి

ఖమ్మంమయూరిసెంటర్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం తుదిశ్వాస వరకు పోరాడిన సీపీఐ సీనియర్ నాయకుడు టీవీ. చౌదరి ధన్యజీవి అని పార్టీ జాతీయ సమితీ సభ్యుడు బాగం హేమంతరావు తెలిపారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన టీవీ. చౌదరి మూడో వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. తొలుత టీవీ. చౌదరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జమ్ముల జితేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితీ సభ్యులు ఎస్‌కే.జానిమియా, కొండపర్తి గోవిందరావుతో పాటు శింగు నర్సింహారావు, పోటు కళావతి, మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వరరావు, సీతామహాలక్ష్మి, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ..



పుస్తకావిష్కరణ చేస్తున్న కవులు, రచయితలు

ఖమ్మంరూరల్: మండలంలోని పెదతండాలో గల బీబీఎం పాఠశాలలో శుక్రవారం జాషువా వేదిక అధ్యక్షుడు మువ్వా శ్రీనివాసరావు అధ్యక్షతన గాజు పూలు కవితా సంపుటి పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాహితీవేత్త, రచయిత ఆచార్య గరికపాటి మణిందర్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రకృతిని కాపాడుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు, రచయితలు ఏ. వెంకటరమణ, కె.రమేష్, కె.బ్రహ్మం, ఆర్.రవి, పి.ఐలయ్య, పి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కస్టడీ
వినోద	నేను స్టూడెంట్ సర్
సాయిరాం	అహింస
ఆదిత్య	బిచ్చగాడు 2
శ్రీనివాస	మేమ్ ఫేమస్
సుందర్	చక్రవ్యూహం

- ఖమ్మంగాంధీచౌక్



ఖమ్మం సహకారనగర్: అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు



ఖమ్మంగాంధీచౌక్: గ్రంథాలయంలో ప్రొఫెసర్ జయశంకర్‌కు పూలమాల వేస్తున్న చైర్మన్



ఖమ్మం సహకారనగర్: ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ఆవిర్భావ వేడుకలు



కామేపల్లిలోని లింగాల క్రాస్ రోడ్‌లో సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



ఖమ్మంరూరల్: కేక్ కట్ చేసి సంబురాలు చేసుకుంటున్న వైఎస్సార్‌టీపీ నాయకులు

ఆవిర్భావ వేడుకలు అదుర్స్..

ఎందరో త్యాగాల ఫలితంగా సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ, స్వరాష్ట్ర కల నెరవేరి తొమ్మిదేళ్లు పూర్తయి పదో వసంతంలోకి అడుగుపెట్టింది. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా పలు రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, కార్యాలయాల్లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు జాతీయ జెండాలను ఆవిష్కరించి అమరవీరుల స్తూపాలు, తెలంగాణ తల్లి, జాతీయ నాయకుల చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి గడిచిన తొమ్మిదేళ్లలో సాధించిన ప్రగతిని పలువురు వివరించారు. కాగా, పలు ఆలయాల్లో దశాబ్ది వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



కూసుమంచి: క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి



రఘునాథపాలెంలో వేడుకలు నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

అంబరాన్నంటిన తెలంగాణ దశాబ్ది ఉత్సవ సంబరాలు



అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



తిరుమలాయపాలెం: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు



ఖమ్మంఅర్బన్: టేకులపల్లి ఆంధ్రాబ్యాంక్ కర్షక సేవా సంఘం ఆధ్వర్యంలో..



సర్దార్ పటేల్ స్టేడియంలో జెండా ఎగుర వేసి సెల్యూట్ చేస్తున్న డీవైఎస్ఓ ఎం.పరంధామరెడ్డి



నృత్యం చేస్తున్న హార్వెస్ట్ స్కూల్ విద్యార్థినులు

బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన..



మంత్రికి జ్ఞాపిక అందజేస్తున్న జిల్లా జడ్జి

ఖమ్మం లీగల్: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను శుక్రవారం సాయంత్రం ఖమ్మం బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బీ.ఎస్.జగ్జీవన్‌కుమార్, రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొనగా మంత్రి మాట్లాడుతూ ఎందరో మహానుభావులు, యువత త్యాగాల ఫలితమే తెలంగాణ ఏర్పడిందని తెలిపారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దిరిశాల కృష్ణారావు మాట్లాడుతూ నూతన కోర్టు భవనాలు, బార్ అసోసియేషన్ విస్తరణకు కృషి చేయాలని కోరారు. దీంతో స్పందించిన మంత్రి సీడీపీ నిధుల నుంచి పీడీఎం కోర్టు నుండి ఫాస్ట్ ట్రాక్ కోర్టు వరకు ర్యాంపు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు న్యాయవాదులు కొల్లి సత్యనారాయణ, మన్నేపల్లి బసవయ్య,మాదిరాజు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



లకారం ట్యాంక్‌బండ్‌పై పేరిణి నృత్యం చేస్తున్న కళాకారులు



ఖమ్మంగాంధీచౌక్: సుగ్గల వారి తోట శివాలయంలో భక్తుల పూజలు



రఘునాథపాలెం: జిల్లా టీడీపీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు



ఖమ్మం మామిళ్లగూడెం: బీఆర్ అంబేడ్కర్ ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



నేలకొండపల్లి: సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఖమ్మంమయూరిసెంటర్: 51వ డివిజన్‌లో.. కార్పొరేటర్ శీలంశెట్టి రమావీరభద్రం

మంత్రి కృషితోనే కల సాకారం



సీనియర్ జర్నలిస్టును సన్మానిస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: టీయుడబ్ల్యూజే(టీజేఎఫ్) వినతితో ఇచ్చిన హామీ మేరకు ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కృషి అభినందనీయమని జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ తెలిపారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించాక సీనియర్ జర్నలిస్టులను సత్కరించి మాట్లాడారు. తొలుత జాతీయ పతాకాన్ని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు జి.రమేష్ ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవితో పాటు కొరకొప్పుల రాంబాబు, గోపి, శెట్టి రజనీకాంత్, ఎస్.కే.జానీపాషా, ఉపేందర్, అమరపు కోటేశ్వరావు, జగదీష్, చక్రవర్తి, తిరుపతిరావు, రోషిరెడ్డి, రామారావు, జీవన్‌రెడ్డి, వెంకటరెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ బోధన

నేలకొండపల్లి: బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోనాయిగూడెం సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ సూచించారు. శుక్రవారం మండలంలోని కోనాయిగూడెం పాఠశాలలో బడిబాటపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన బోధన, భోజనం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్లమూడి నర్సయ్య, కార్యదర్శి బోళ్ల వీరబాబు, వార్డు సభ్యులు జంగం లక్ష్మీనారాయణ, కుమ్మరి నాగమణితో పాటు పాఠశాల హెచ్ఎం పెద్ది జగన్నాథం, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



కోనాయిగూడెం పాఠశాలలో మాట్లాడుతున్న సర్పంచ్ పుల్లమ్మ

'బడిబాట'ను విజయవంతం చేయాలి..

ఖమ్మంరూరల్: నేటి నుంచి 17 వరకు నిర్వహించనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈఓ ఎం.శ్యాంసన్ తెలిపారు. శుక్రవారం ఎంఆర్సీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బడిబాటలో ప్రభుత్వ పాఠశాలలు సాధించిన విజయాలు, ప్రభుత్వం చిన్నారులకు కల్పిస్తున్న సౌకర్యాలను ఉపాధ్యాయులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఇంగ్లిష్ మీడియం ప్రవేశ పెట్టడంతో పాటు పాఠ్యపుస్తకాల పంపిణీ, మధ్యాహ్న భోజనం మెనులో మార్పులు, డిజిటల్ ఎడ్యుకేషన్, పాఠశాలలో చేరిన రోజే యూనిఫాం అందించనున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్‌ను గెలిపించి సోనియా రుణం తీర్చుకుందాం



మాట్లాడుతున్న దుర్గా ప్రసాద్

కూసుమంచి: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకుందామని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండలంలోని జుజుల్‌రావుపేట గ్రామంలో టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించాక గ్రామస్తులు సోనియా చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఉద్యమ సెంటిమెంట్‌తో అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ ప్రజల ఆకాంక్షలను అబాసుపాలు చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు ఎండగట్టి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని కోరారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మట్టె గురవయ్య, ఎంపీటీసీ బానోత్ సుజాత, నాయకులు ఎండీ హఫీజుద్దీన్, బానోత్ వినోద, ఎడవెల్లి రాంరెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా జలబిందెల కార్యక్రమం



జలబిందెలతో ఎమ్మెల్యే కుటుంబసభ్యులు

కూసుమంచి/నేలకొండపల్లి: కూసుమంచి మండలంలోని రాజుపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయ ప్రారంభం, విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని శనివారం నిర్వహించనుండగా.. శుక్రవారం జలబిందెల కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే నేలకొండపల్లి మండలంలోని బోదులబండలో శ్రీ కంఠమహేశ్వరస్వామి-సురమాంబదేవిల దేవాలయ 3వ వార్షికోత్సవ సందర్భంగా భక్తులు జల బిందెలతో తరలివచ్చి విగ్రహాలకు జలాభిషేకం చేశారు. వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య పూజలు నిర్వహించగా.. రాజుపేటలో ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి ఆయన కుటుంబసభ్యులు సభ్యులు పాల్గొనగా.. బోదులబండలో టీపీసీసీ సభ్యుడురాయల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఎంపీటీసీ సుధాకర్ పాల్గొని పూజలు చేశారు.

బోనాలతో అమ్మవార్లకు మొక్కులు..

రఘునాథపాలెం: మండలంలోని పాపటపల్లిలో శుక్రవారం శ్రీలక్ష్మీతిరుపతమ్మ అమ్మ వారికి బోనాలతో భక్తులు మొక్కులు చెల్లించారు. గురువారం విగ్రహ ప్రతిష్ఠ వేడుకలను వందలాది భక్తుల సమక్షంలో నిర్వహించగా.. గ్రామస్తులు బోనాలతో ఊరేగింపుగా అమ్మవారి వద్ద సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

చెరువుల పండుగను ఘనంగా నిర్వహించాలి

రఘునాథపాలెం: తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ఈ నెల 8న మత్స్యకారులతో కలిసి రైతులు ఏర్పాటు చేసే చెరువుల పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని చింతగుర్తి సర్పంచ్ మెంటం రామారావు పేర్కొన్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి బాషా అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వేడుకల నిర్వహణ ఏర్పాట్లుపై సమీక్షించి ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు.

భవిష్యత్‌లో ఖమ్మం మరింత అభివృద్ధి..

- మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- లకారంపై వేడుకలు, ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ఖమ్మంమయూరిసెంటర్: గొంగళి పురుగులా ఖమ్మం నేడు సీతాకోక చిలుకలా మారిందని, లకారం చెరువు ఒకప్పుడు కంప చెట్లు, మురికి నీళ్లతో ఉండగా ఇప్పుడు ఆహ్లాదంగా మారిన పరిస్థితులను చూడొచ్చని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఖమ్మం లకారం ట్యాంక్ బండ్‌పై శుక్రవారం సాయంత్రం ఏర్పాటుచేసిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి పువ్వాడ అభివృద్ధి, సంక్షేమ పథకాల స్టాళ్లను ప్రారంభించారు. అనంతరం తొమ్మిదేళ్లలో ఖమ్మంలో జరిగిన అభివృద్ధి పై రూపొందించిన నాడు-నేడు వీడియోను చూశాక ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక రూ.2 వేల కోట్ల నిధులు వెచ్చించి ఖమ్మం నగరాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. ఈ అభివృద్ధి నిరంతరం కొనసాగుతుందని చెప్పారు. తాగునీటి కోసం ఇబ్బందులు పడే రోజులు పోగా.. లకారం చెరువును మిషన్ కాకతీయలో భాగంగా రూ.30 కోట్ల నిధులతో ఆధునీకరించి, సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మించామని వివరించారు. ఇక కొత్త బస్టాండ్, ఐటీ హబ్, మున్సిపల్, కలెక్టరేట్ కార్యాలయాలు నిర్మించగా, మెడికల్ కళాశాల మంజూరైందని తెలిపారు. ఉద్యమ నాయకుడైన కేసీఆర్ పాలన పగ్గాలు చేపట్టడంతో ఇంత అభివృద్ధి సాధ్యమైందని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులతో పాటు నాట్యాలయాల విద్యార్థులు, నృత్య బృందాలు ఇచ్చిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వీరునాయక్ బృందం ప్రదర్శించిన పేరిణి నృత్యం మైమరిపించింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ పునుకొల్లు నీరజ, కలెక్టర్ వీ.పీ.గౌతమ్, అదనపు కలెక్టర్లు స్నేహలత, మధుసూదన్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



స్టాల్‌లో పరిశీలిస్తున్న మంత్రి పువ్వాడ, కలెక్టర్ గౌతమ్, సీపీ వారియర్



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు హాజరైన ప్రజలు

దేశం అనుసరించేలా కేసీఆర్ పాలన

ఖమ్మంమయూరిసెంటర్: ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో దేశం అనుసరించేలా రాష్ట్రం అభివృద్ధి సాధించి పురోగమిస్తోందని రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో పార్టీ ఖమ్మంరూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్‌తో కలిసి లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంపీ నామా నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు, గోళ్లపాడు, కాచిరాజుగూడెం, తెల్దారుపల్లి, తీర్థాల గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రూ.1,58,000ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. రాష్ట్రాన్ని అబ్బురపరిచే రీతిలో అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్‌ను మళ్లీ గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టెలికాం సలహా మండలి సభ్యుడు చిత్తారు సింహాద్రి యాదవ్, పార్టీ పల్లెగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు జర్పుల వెంకటేష్ , రూరల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కోమరబత్తిని మురళి, నాయకులు గొడ్డేటి మాధవరావు, నామ సేవా సమితి బాధ్యులు చీకటి రాంబాబు, మునిగంటి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కు అందిస్తున్న నల్లమల